కాలానికి దూరంగా..

బి.వి.రమణ రావు

చూస్తూండగా గత అయిదారు సంవత్సరాల్లో మా తిరుమలరావు పేరు ప్రతిష్టలు తారాపథం అందుకున్నాయి. "ఆరనిచిచ్చు" "పిచికలగూడు" "కోటగోడలు" మొదలయిన నవలలు ఒకదాని వెనక ఒకటి పండితులు మొదలు పామర్ల వరకూ మెచ్చుకోవడంతో సాహితీ వేత్తల్లో ముందు వరసలోకి చొచ్చుకొచ్చేసేడు. మహా మహా కొమ్ములు తిరిగిన రచయిత (త్రు) లనుకున్నవాళ్ళంతా తమ కళ్ళ ముందరే చూస్తూండగా కాశ్మీరు శాలువాలూ, పట్టు కండువాలూ, పూలదండలూ వేయించుకుంటూ సాహిత్య గర్భంలో నిలువునా వేళ్ళు తన్నేసి నిలబడి అట్టహాసం చేస్తున్న తిరుమలరావు పేరు వింటే గుడ్లు తేలేస్తున్నారు. అతని రచనలు వరదల్లై పత్రికా ప్రపంచాన్ని ముంచేస్తుంటే గుడ్లప్పగించి చూస్తున్నారు.

రచయిత ఎంతవాడు అంతవాడుగానే వుంటే యిబ్బందిలేదు. మా వీధిలో నా అంత రచయిత మరోడు లేడు. అలాగే వాళ్ళ కాలనీలోకల్లా గొప్ప రచయితగా వుండిపోతే తిరుమలరావుని మాత్రం ఎవరేమంటారు! యాచకస్య యాచకోశ్శత్రుః అన్న సామెత ముఖ్యంగా రచయితలకి అన్వయిస్తుంది. కష్టపడి చమటోడ్చి రాస్తే వొచ్చిన ప్రతిఫలమల్లా కాస్తంత పేరు. దాంట్లోకూడా యింత కాంపిటీషనంటే కళ్ళూ వొళ్ళూ మండవు!

అయిదారేళ్ళ క్రితం వరకూ తిరుమలరావు రచనలు మామూలు సంసారిక సాధక బాధకాల సరిహద్దుల్లో సాధారణ స్థాయిలో వుండేవి ఒక సందేశాన్నికాని ఒక సాంఘిక సమస్యకి పరిష్కారాన్నికాని అతని రచనల్లో ఎన్నడూ ఎవడూ చూడలేదు. నేనూ తిరుమలరావూ పత్రికల్లోపడ్డ మా రచనల గురించి పరస్పరం అభినందించుకునేవాళ్ళం. అలాంటివాడు ఉన్నట్టుండి ధర్మ సంస్థాపనార్థం సంభవించిన యుగపురుషుడులాగ సాంఘిక సమస్యల్ని ఆధ్యాత్మిక మసాలాతో మేళవించి ప్రబోధాత్మకమైన నవలలు రాయడం, అది చదివి ప్రజలు ఓహో అంటే ఓహో అని మెచ్చుకోవడం, చూస్తుంటే నాబోటిగాడికి కథలు రాయడమంటేనే చేతులాడటం లేదు

* * *

అంతా పది రోజుల క్రితం అనుకుంటాను, అరుణా విశ్వనాథ్ రాసిన 'మా పాప' నవలకి సాహిత్య ఎకాడమీ ఎవార్డు వొచ్చిన సందర్భంలో ఆ దంపతులు వాళ్ళింట్లో ఓ పార్టీ ఏర్పాటు చేసారు భోజనాలయ్యాక అక్కడో సాహిత్య గోష్ఠి తయారైంది. అందరూ ఇతోధికంగా 'మా పాప'ని పొగిడేరు. నిజానికి అందులో ప్రత్యేకత ఏమీ లేదు. శుద్ధ దేశవాళీ సరుకు. కథ అష్ట వంకర్లుగానూ తిరిగి చివర ఘట్టంలో ప్రేమికులు యిద్దరూ వాళ్ళ మూడేళ్ళ కుర్రాణ్ణి పీటమధ్య కూర్చో పెట్టుకుని వర్ణాంతర వివాహం చేసుకుంటారు. అయితే అందులోని కొన్ని సన్నివేశాలు యీమె రాసినవేనా అనిపించేటంత బాగున్నాయి.

అరుణ భర్త విశ్వనాథ్ చాలా సరదా అయినవాడు. లక్షలు లక్షలు రెండు చేతులా సంపాదిస్తున్న ఫిల్ము డిస్ట్రిబ్యూటరు. వాళ్ళ పెళ్ళయ్యి నాలుగేళ్ళయింది. అప్పట్నుంచీ ఏదో పేరు చెప్పి

పెద్ద కథ

పదిమంది రచయితల్ని పోగేసి తరచు పార్టీలివ్వడం ఆతనికి సరదా. సభలన్నా సన్మానాలన్నా సావనీర్లన్నా ధారళంగా విరాళాలూ, విస్కీ బాటిళ్ళూ యిస్తూంటాడు పైగా చదువూ సంస్కారం, పదిమందిలో గౌరవం, పలుకుబడీ గలవాడు. ఎకాడమీ సకాలంలో నేల్కొని అరుణ పుస్తకాన్ని గౌరవించింది లేకపోయినా దానికి పదిరెట్లు అట్టహాసంతో అరడజను మినిష్టర్లని పిలిచి బ్రహ్మాండమైన సన్మాన సభ ఏర్పాటు చేయించుకోగల సమర్థుడు

"అరుణని యిప్పుడప్పుడే మరో నవల ప్రారంభించొద్దంటున్నాను" అన్నాడు విశ్వనాథ్

"అన్యాయం, ఘోరం, మహాపాపం! భార్య భావ స్వాతంత్ర్యాన్ని అరికట్టడానికి మీకేమి హక్కుంది! తెలుగు రచయిత్రుల భర్తల సంఘం స్థాపించి మీ దౌర్జన్యాన్ని ప్రతిఘటిస్తూ ఉద్యమం లేవదీస్తాను." అంటూ బెదిరించేడు ముళ్ళపూడి సత్యం (ఉరఫ్ ముత్యం).

"చేస్తే చెయ్యండి కాని ఒకటి మాత్రం ఖాయం అరుణ నవలంటూ రాస్తే యింతకంటే మంచిది రాయాలి. అంతేకాని పేరొచ్చింది కదా యింక ఏమిరాసినా చలామణి అవుతుందన్న గర్వంతో చెత్తరాస్తే ఒప్పుకోను" అన్నాడు విశ్వనాథ్.

"అలా ఎందుకనుకుంటారు! రాసిన కొద్దీ చెయ్యి నలుగుతుంది. ప్రపంచానుభవం, విమర్శనాశక్తి, రచనాభిలాష ఆనాటికానాడు పెరుగుతాయి కనక ముందు రాసిన వాటికంటే తర్వాత రాసినవి బాగుండి తీరతాయి" అన్నాడు పత్రికా విలేఖరి విహారి.

"కాని పరిణామం దానికి వ్యతిరేకంగా కనబడుతుంది పెద్ద పెద్ద రచయితల సంగతే చూద్దాం. మొదట్లో రెండో మూడో రపే రప్‌మని రాసి పేరు సంపాదిస్తారు. ఇక జీవితాంతం ఆ పేరు నిలబెట్టుకోడానికి ఆరాటం పోరాటం. ఈ మధ్య వాళ్ళు రాసినవి మొదట్లో వాళ్ళు రాసినవాటితో పోల్చి చూస్తే వాళ్ళే పిల్లానిపిస్తుంది"అంది అరుణ.

"అలా అని రాయడం మానేయమంటారా! ప్రేమ, పెళ్ళి, తాళూకు సమస్యలు తప్ప మనకి కథావస్తువు లేనప్పుడు రకరకాల 'పెర్ముటేషన్ ఎండ్ కాంబినేషన్' ఉపయోగించి, రాసుకుంటూ పోవడమే. రాసేవాళ్ళ అభిరుచికీ చదివేవాళ్ళ అభిరుచికీ మధ్య మంచి సమన్వయం కుదిరింది కనకనే సాహిత్యం మహా వ్యక్తమై ఇంతమందికి ఆశ్రయమిస్తుంది" అన్నాడు కొత్తగా పత్రిక ప్రారంభించిన శతభిషం

"నిజంగా మనం తిరుమలరావుని గురించి గర్వపడాలి. అయిదారేళ్ళక్రితం అతని రచనలకీ యిప్పటి రచనలకీ పోలికుందా!" అన్నాడు న్యూస్ రీడర్ ప్రకాశం.

"అతనదృష్టవంతుడు అయిదేళ్ళక్రితం భార్య పోయింది. వెంటనే వాళ్ళ కాలేజీలోనే అసిస్టెంట్ లెక్చరర్‌గా పని చేస్తున్న చక్కని చుక్కలాంటి అమ్మాయిని పెళ్ళాడేడు" అన్నాడు విహారి.

"అంతేరా బ్రదర్, భగవంతుడు రచయితల కవీన అవసరాల్ని గుర్తించనంత కాలం సాహిత్యం గతింతే. ఏదో విధంగా దుఃఖం దిగమింగడానికి అందమైన అమ్మాయిలమీద కథల్లి కాలక్షేపం చేస్తుంటే రచనల సాంకేతిక స్థాయి దిగజారక ఎగబాకుతుందా! అంటూ వాపోయాడు శతభిషం.

"వాడి ప్రతాపం మాత్రం ఇంకెన్నాళ్ళు! కొత్తపెళ్ళాం ఎప్పటికీ కొత్త పెళ్ళాంగానే వుండదు." అన్నాడు ఆవేశంతో ఆకాశవాణి ముత్యం.

"ఛీ! ఛీ! వూరుకోండి!" అంటూ చేతిలోవున్న 'మాపావ' ప్రతి ముత్యం మీదికి అరుణ గిరవాటెట్టడంతో ఆ టాపిక్ అంతటితో ఆగింది.

'అందరూ వెళ్ళిపోయాక నన్ను యింట్లో దిగపెట్టడానికి కార్లో తీసుకెడుతూ "ఉన్నట్టుండి తిరుమలరావు గారు ఇలా ఎలా రాయగలుగుతున్నారంటారు?" అన్నాడు. విశ్వనాథ్

"అలా నేనెందుకు రాయలేక పోతున్నానో తెలిస్తే అతనెలా రాయగలుగుతున్నాడో గ్రహించ గలిగే వాణ్ణి"అన్నాను

"అవి ఆయన సొంతంగా రాసినవి కావనీ అలాంటివి తనెక్కడో చదివిన జ్ఞాపకముందనీ అరుణ కూడా అంది" అన్నాడు అతని ప్రతీ అక్షరంలోనూ అసూయ తొణికిసలాడుతుండగా.

"షేక్స్పియర్ డ్రామాలన్నీ రాసింది మరొకడనే వాదన కూడా వుంది అటువంటి సందేహం కలగకుండా వుండలే కాని కలిగితే ఎన్నైనా ఆధారాలు ఊహకి అందుబాటులో వుంటాయి" అన్నాను, మళ్ళీ ఆ మాటెత్తకుండా. అతని పెళ్ళామో గొప్ప రచయిత్రి అని అతని నమ్మకం. నిజానికామె విశ్వనాథ్ భార్యే కాకపోతే ఎకాడమీ ఎవార్డు వొచ్చుండదన్నది నిర్వివాదాంశం.

*   *   *

ఆ నాటి విమర్శలు యింకా నా చెవుల్లో గింగురుమంటూనే వున్నాయి ఇంతట్లోకే హటాత్తుగా గుండెపోటుతో తిరుమలరావు చచ్చిపోయాడన్న దుర్వార్త దిగ్భ్రమ కలిగించింది. నేను హైదరాబాద్ వెళ్ళేటప్పటికి అంత్యక్రియలు అయిపోయాయి. సంతాప సభకి మాత్రం టైముకి అందుకున్నాను. ఆ నాటి పత్రికలన్నీ కంటతడి పెట్టేయి. రేడియో కూడా గొల్లుమంది.

వాళ్ళింటి కెళ్ళి తిరుమలరావు రెండో భార్యని పరామర్శిద్దామనుకున్నాను కాని మళ్ళీ మనస్కరించక వూరుకున్నాను. తిరుమలరావు మొదటి భార్య బ్రతికున్న రోజుల్లో తరచు వాళింట్లోనే దిగుతూండేవాణ్ణి వాళ్ళది నిజంగా చిన్న కుటుంబం

యాపిల్ హల్వా

కావలసిన వస్తువులు :- యాపిల్ పండ్లు 2, పంచదార చిన్న కప్పు, నెయ్యి కొంచెం మాత్రం, యాలకులు 4, జీడిపప్పులు4

తయారుచేయు విధానము :- యాపిలు పండ్లు తొక్కుతీసి చిన్న చిన్న ముక్కలుగా కోసి వుంచుకోవాలి. వాటిని మూకుడులో వేసి ముక్కలకు సరిపడా నీరుపోసి స్టవ్ మీద పెట్టాలి నీరు యిగిరిపోయాక గరిటతో ఆ ముక్కలను కలిపేస్తే ముద్దగా అయిపోతుంది అప్పుడు పంచదార పోసి కలపాలి. తర్వాత యాలకు పలుకులు పొడి కొట్టి అది వేసి, జీడిపలుకులు కూడా కలిపి నెయ్యివేసి బాగా కలిపెయ్యాలి. 4 నిమిషాలుంచి ఆర్పివెయ్యాలి. కావాలంటే రంగు వేసుకోవచ్చు ఇది త్వరగా అయిపోయి కంటికి యింపుగా తినటానికి వుల్లగా తియగా వుంటుంది.

— చిత్రపు లక్ష్మి

"శ్రీరామ రక్ష"

చంటి బిడ్డలకు తలంటి నీళ్లు పోసే టప్పుడు, ఒళ్లంతా సున్నిపిండితో తోమి శుభ్రంగా నీళ్లుపోసి, చివర తొందరగా తల మీద నుంచి రెండు చెంబుల నీళ్లు దిమ్మరిస్తారు. తర్వాత కొద్ది నీళ్లు తల చుట్టూ చుట్టి "శ్రీరామ రక్ష" అంటారు.

పసిబిడ్డలకు తలపై నీళ్లు దిమ్మరించే టప్పుడు ఉక్కిరి బిక్కిరి కావడం సహజం అది ప్రాణాపాయానికి దారి తీస్తుంది. అందువల్లనే "ఓ శ్రీరామా! ఈ బిడ్డను రక్షించు" అంటూ "శ్రీరామ! రక్ష" అని సంస్కృతంలో చెప్పడం జరిగేది. అదే క్రమంగా "శ్రీరామ రక్ష" అనే రక్షగా నిలిచిపోయింది.

పసిపిల్లలకే కాదు– పిల్లవాళ్లకు ఎంత వయస్సు వచ్చినా తల్లి తలంటిపోసేటప్పుడు చివర 'శ్రీరామ రక్ష' పెట్టడం యిప్పటికీ

ధర్మ పథం

కూడా కొన్నిచోట్ల కానవస్తుంది.

అయితే శ్రీరాముణ్ణే ఎందుకు ఇలా ప్రార్థించాలి? మరొక దేవతను ప్రార్థించ కూడదా? అనే సందేహం కలగవచ్చును.

మనవారిలో శైవ, వైష్ణవ మతాలు ఉన్నవి గదా! శైవులు శివునీ,వైష్ణవులు విష్ణుదేవుని ఆరాధిస్తారు. ఒకమతం వారికి వేరొక మతంవారి దేవుడు నచ్చడు రాముడు ఇద్దరికీ నచ్చుతాడు. 'రామ' అనే రెండక్షరాల మంత్రంలోనూ 'రా' విష్ణు మంత్ర బీజం, 'మ' శివమంత్ర బీజం. త్యాగయ్యగారు 'ఎవరనీ నిర్ణయించేదిరా?' అనే కీర్తనలో 'శివ మంత్రమునకు 'మ' బీజము, కేశవ మంత్రమునకు 'రా' బీజము అని చెప్పి ఉన్నారని అందరికీ తెలిసినదే! అందువల్ల శివ కేశవ తత్త్వాలు రెండూ శ్రీరామ తత్త్వంలో ఇమిడి ఉన్నాయని తెలుసుకోవాలి.

ప్రయాణ సమయంలో "అగ్రతః వృషభ తశ్చైవ" అని పూర్వం శ్లోకం చదివేవారు. ప్రయాణం చేసేటప్పుడు చోరుల వల్ల క్రూరమృగాల వల అపాయం కలగకుండా రామలక్ష్మణులే రక్షించగలరని వారినే స్మరించేవారు

ఇక నిద్రపోయేటప్పుడు దుస్వప్నాల వల్ల బెదరుపాటు కలగకుండా చెయ్యాలని దేవతలను ప్రార్థిస్తూ "రామం స్కందం హనూమంతం' అని మొదట శ్రీరాముణ్ణే స్మరిస్తారు. అతనిని నమ్ముకుంటే అడవిలోకి పోయినా ఎట్టి భయం ఉండదని చాల మంది విశ్వాసం!

"శ్రీరామ రక్ష" పిల్లలకే కాదు, పెద్దలకు కూడా అవసరమే!

—బులుసు వేంకటరమణయ్య

చింతలు లేని కుటుంబం. రెండో భార్యని కట్టుకున్నాక నేను వాళ్లింటికి వెళ్లడం పడలేదు. పెళ్లయ్యాక మొందోసారి తన డిపార్టుమెంటులో అసిస్టెంటుగా ఆమెనో సారి పరిచయం చేశాడు. ఆమె యమ్మెస్సీ చేసేయిందట. తెలుగు మాట్లాడటం వొచ్చును కాని చదవటం రాదుట. కొంచెం ముభావంగా వున్నా మంచి రూపం, హుందాతనం ఆమెలో కొట్టొచ్చినట్టు కనబడతాయి. ఆమెని తొలి సారిగా తను ఫెలోషిప్ మీద అమెరికా వెళ్లినప్పుడు ఆమెనక్కడ కలుసుకున్నాడుట. ఎంతక్రితం రెండేళ్లనుంచీ ఆమె అక్కడే రిసెర్చి స్కాలర్‌గా వుందిట. మొత్తంమీది పాపం! చాలా దురదృష్టవంతురాలు ఏది ఏమయినా ఆమెని కలుసుకుని ఓదార్చవలసినంత సన్నిహితుణ్ణికాదు కనక మర్నాటి ఉదయం తిరిగి వెళ్లిపోడానికి నిర్ణయించుకుని నడుం వాల్చేను ఇంతలోకే హోటల్ బోయ్ వొచ్చి నాకోసం ఎవరో వొచ్చేరని చెప్పేడు. పిలవమన్నాను. వచ్చినవాడు కేన్సర్ హాస్పటల్లో వార్డుబోయ్‌ట. "గుడ్ మార్నింగ్‌సార్. మీకు నిరంజన్‌గారి పుత్తరం యిమ్మన్నారు" అంటూ ఓ కవరు చేతికిచ్చేడు. నిరంజనంటే ఎవరో గుర్తురాలేదు.

కాలానికి దూరంగా

"నిరంజన్‌గారేం చేస్తున్నారు?" అని అడిగేను కవరు చింపుతూ.

"కేన్సర్ హాస్పటల్ స్పెషల్‌వార్డు 'బి'లో రూం నెంబర్ త్రీసార్. లివర్ కేన్సర్. హోప్లెస్ కేస్ సార్" అన్నాడు నా ప్రశ్నకి విపులంగా సమాధానమదే అయినట్టు.

ఉత్తరంతీసి చదివేను. "నన్ను మరిచిపోయి వుంటారు. అయిదేళ్ల క్రితం ఓ సాయంత్రం ఫుల్‌మూన్ హోటల్లో కలుసుకున్నాం. అప్పుడు మీరు అ.భా.తె.ర.మ. సభకి డెలిగేట్‌గా వొచ్చేరు. తిరుమలరావుగారి అకాల మరణం సందర్భంలో విన్న జరిగిన సంతాప సభకి మీరొచ్చేరని ప్రాంతీయ వార్తల్లో విన్నాను. ఆ విషయంలో అత్యవసరంగా మీతో ఏకాంతంగా మాట్లాడాలి. దయయుంచి తప్పకుండా రండి– నిరంజన్."

"నేనీ హోటల్లో వున్నానని ఎలా తెలుసు?"

"ఏదో పేపరాఫీసుకు ఫోన్‌చేసి కనుక్కున్నారండి. తప్పకుండా రావాలిసార్, చాలా ట్రాజిడీగా వున్నారు. ఎప్పుడొస్తున్నారో కనుక్కురమ్మన్నారు సార్" అన్నాడు. సాయంత్రం వొస్తానని చెప్పమన్నాను.

అయిదేళ్ల క్రితం తెలుగు రచయితల మహాసభకి తిరుమలరావు ఆహ్వాన సంఘాధ్యక్షుడు. నేనూ దానికో డెలిగేట్ని. తిరుమలరావు చాలా హడావిడిగా వున్నాడు ఓ సాయంత్రం ఏమీ తోచక ఊరదాకి కొత్తగా తెరచిన ఫుల్‌మూన్ హోటల్‌కి వెళ్లి అరుబయట లాంజ్‌లో కూర్చున్నాను ఆట్టే రష్ లేదు ఇంతలోకె గుడీవినింగ్ అనే అపరిచిత కంఠం వినపడటం, వెంటనే ఆ కంఠం తాలూకు మనిషి ప్రత్యక్షమై నాకో మందహాసం ప్రసాదించి నాముందు కుర్చీలో కూర్చుని 'బోయ్ ఆ టేబుల్ మీదున్న బాటిలూ గ్లాసు యిక్కడ పెట్టి మరో గ్లాసు సోడా తీసుకురా" అనడం క్షణంలో జరిగిపోయింది అతనూ నావైపు తిరిగి "నాపేరు నిరంజన్ మిమ్మల్ని గురించీ మీ రచనలు గురించీ తిరుమలరావుగారు చెబుతూ వుంటారు ఉదయం సభలో మీరు కథానికల్ని గురించి చేసిన ప్రసంగం చాలా బావుంది." అన్నాడు.

నేను లేచ్చక్కా పోదా మనుకున్నాను ఆ సభ రభస భరించలేక యిక్కడికొచ్చేను. ఒకటే గందరగోళం మాట్లాడేవాళ్ళెక్కువ వినేవాళ్ళు తక్కువ. ఎవర్నేనా పలకరిస్తే చాలు రెండు నిముషాలు ఆమాటా యీమాటా చెప్పి మూడో నిముషంలో తన కొత్త రచనా

ప్రస్తావన తీసుగొచ్చి అక్కడి కక్కడే నిలబెట్టి కొంత భాగం చదివి వినిపించడం, ఇంకా మనలో సహనం వుందని తోస్తే రాత్రి మనం ఎక్కడుంటామో చెబితే అక్కడికొచ్చి మిగిలిన రసవత్తరమైన భాగాలు వినిపిస్తా మంటూ పీక్కుతినడం! ఇదీ వరస! ఈ మూన్‌లోకొచ్చినా జలగలాగ తగిలేడు వీణ్ణి వొదుల్చుకోవడం ఎలాగా అని ఆలోచిస్తూ గ్లాసు పైకెత్తి "ఛియర్స్. మీ రెవరి కోసమో ఎదురు-చూస్తున్నట్టున్నారు." అన్నాను ఫుల్ బాటిల్ వుండటం చూసి.

"నే నీ వూరొచ్చి ఆర్నెల్లయింది. నాకున్న స్నేహితులిద్దరే. మొదటి స్నేహితుడు తిరుమలరావు, రెండో స్నేహితుడు వీడు" అంటూ బాటిల్ కేసి చూపెట్టేడు.

నేవీబ్లూ స్ట్రెచ్‌లాన్ ఫాంటూ, వైట్ ఓపెన్ కాలర్ టెరీకాట్ షర్టూ, చామన ఛాయతో కండలు తిరిగిన శరీరం, మెరిసే వల్లటి జుట్టూ, మొహం మీద దట్టమైన స్ఫోటక మచ్చలు. అది ఫేషనో జబ్బో తెలీదు నల్లద్దాలున్న లైబ్రేరీ ఫ్రేము కళ్లజోడు సినిమాలో విలన్ లాగున్నాడు. వయస్సు ముప్ఫయ్యయిదుం టాయి.

"మీరేం చేస్తున్నారు?" అడిగేను.

"ప్రస్తుతం రెండు వేళలా యిదే చేస్తున్నాను. నేను యమ్మే పేసయ్యేను. స్వగ్రామం గుంటూరు. మా మేనమామ యేభయ్యేళ్ల క్రితం ద్వీపాంతర వాస శిక్ష మీద అండమాన్స్ వెళ్లేడు. తర్వాత అక్కడే స్థిరపడి టింబర్ అండ్ కేన్ ఎక్స్‌పోర్ట్స్ వ్యాపారం చేసి లక్షలు గడించేడు. పోర్ట్ బ్లెయిర్‌లో కిరీటంలేని రాజుగా వెలిగి ఏడాది క్రితం పోయేడు. ఆయన ఆస్తికి వారసుల్లేకుండా పోతారేమోనని మా తల్లి దండ్రులు నన్నక్కడికి పంపి కృతార్థు లయ్యేరు. నేను ఎనిమిదేళ్లుగా అక్కడే వుంటూ ఈ మధ్యనే యిక్కడి కొచ్చేను" అన్నాడు నిర్లిప్తంగా.

"ఇండోమాన్స్ ఎక్స్‌పోర్ట్స్ కార్పొరేషన్ అన్న ఎడ్వర్‌టైజ్‌మెంటు సావనీర్లో చూశాను" అన్నాను.

"ఓ! చూశారా! అదే మా ఫర్మ్."

"మీకు తిరుమలరావుతో ఎలా పరిచయ మైంది?"

"ఆయన రాసిన 'జూలియోరోమియట్' అనే వ్యంగ్య నాటిక రేడియోలో విని అభి నందిస్తూ ఆయనకి ఉత్తరం రాశాను. జవాబు రాశారు. అలా ప్రారంభమైన మా పరిచయం స్నేహంగా మారింది. అన్నాడు."

"ఎన్నాళ్ళుంటారిక్కడ?" అడిగేను

"ఇంకా ఏమీ నిర్ణయించుకోలేదు"

"మరి మీ కుటుంబం?"

"ఆ బెడదేమీ లేదు."

"ఇంకా పెళ్ళాడ లేదన్న మాట!"

బాటిల్ మళ్ళీ అందుకుని గ్లాసులో పోసుకుని రెండు అయిస్ క్యూబ్స్ వేసుకుని నా మొహంలోకి చూస్తూ వో చిరునవ్వు విసిరి "పెళ్ళయింది కాని విడిపోయాం" అన్నాడు.

చదువూ డబ్బూవున్న యువకుడు నిరంజన్. నడిమంత్రపుసిరి కారణంగా అలక్ష్యంచేసో, హింసించో వయ్యారన్నో భయాన్నో పెళ్ళాం గొంతుకోసి వీడు విచ్చల విడిగా అచ్చోసిన ఆంబోతులాగ తిరగడం అలవాటు చేసుకునుంటాడు. ఇలాంటి దుర్మార్గుల్ని దండించ

ప తి త

'పశువా! త్రొక్కావు చాల'ని
ప్రక్కకు త్రోసింది ముళ్ళకంచె
'రక్తమైనా తుడుచుకో, స్టుపిడ్'
అంది జేబులో కర్చీఫ్.
కనబడని నక్షత్రాలు
ఫక్కున నవ్వాయి.
సినిమా షూటింగుల్లో
హీరోయిన్ల ప్రణయంలోవలె
చైతన్యం శూన్యం
చీకటి వెలుగులో తిరిగే ఈ యంత్రంలో.
ముళ్ళల్లో దిగబడినా
హృదయంలో అంధకారాన్ని చుంబిస్తూ
'ఇహపరాలకి వారధిని నేను'
అంది ప్రక్కనున్న
సోయగాల గులాబి.
'ఇది సమాధిదారి సుమా!'
హెచ్చరిక చేసింది
క్రింద నలిగిన మట్టి
అంబరాన్ని కౌగిలించుకొని
తనువు మరిచింది అంతరాత్మ!

— డా. కె. వి. యస్. మూర్తి

దాని కేదైనా గట్టిచట్టం వుంటేనే కాని ఈ సమాజం బాగుపడదు. వాడి తాగుడూ వాడి దేవదాసు పోజూ చూస్తూంటే నిజంగా నాకు వొళ్లు మండింది. నేనింకా మొదటి పెగ్‌లో వున్నాను; వాడప్పుడే రెండో పెగ్గై మూడో పెగ్గులో కొచ్చేడు. చదువూ డబ్బూ ఆరోగ్యం దుర్వినియోగం చేసుకోవడం, బాధ్యతలేని పోరంబోకులా జీవించడం ఈనాటి యువకులకో ఫేషనయి పోయింది. ఇలా ఆలోచిస్తూంటే "మీ ఆలోచనలూ అంచనాలు తప్పు. ఆమె లక్షాధికారి కూతురు. చదువుకుంది, అందమైంది. మా గుమాస్తాతో లేచిపోయింది" అన్నాడు.

క్షణంపాటు నా ఆలోచనా శక్తి స్తంభించి పోయింది. కాస్త తేరుకుని "మీ తల్లిదండ్రులూ అన్నదమ్ములూ ..." అంటూండగా "అందరూ గతించేరు. ఒక్క చెల్లెలుంది. బియ్యస్సీ పేసయింది. మెడిసిన్ చదువుతానంటే డొనేషన్ కట్టి చేర్పించేను. పుష్కలంగా డబ్బు పంపి జాగ్రత్తగా చదువుకోమన్నాను. ఇప్పుడు మణిపాల్లో రెండోయేడు చదువుతుంది. ఒక ఫైనలియర్ విద్యార్థిని ప్రేమించిం దట. ఈలోగా దానికి అయిదేళ్ల చదువు కోసం యిచ్చిన డబ్బూ ఖర్చు పెట్టేసి మళ్లీ డబ్బుకోసం రాసింది. వీల్లేదు పొమ్మన్నాను. ఇన్నాళ్లూ యిద్దరూ కలిసి జల్సాగా గాలిలో తేలిపోతూ డబ్బు తగలే సుంటారు. డబ్బంతా అయిపోయాక భూమ్మీద పాదాలు మోపింది. ఈలోగా ఆ కుర్రాడి తల్లి తండ్రులు తమ బుద్ధి మంతుడైన కొడుకు పొరబాటున ఒక స్ట్రీట్ బిచ్ వల్లోపడి భ్రష్టుడై పోయినట్టు గ్రహించి మా చెల్లెలు మొహంమ్మీద వుమ్మేసి పొమ్మనుంటారు. ఆ కుర్రాడు కూడా యిప్పుడు కళ్లు తెరిచి ప్రేమమైకం లోంచి బయటపడి బుద్ధిగా తల్లిదండ్రులు చూపెట్టిన పిల్లనే పెళ్లాడటానికి నిర్ణ యించుకున్నాడట. అదీ వాళ్ల ప్రేమ పర్యవసానం."

"మీ చెల్లెల్ని వెళ్లి కలుసుకున్నారా?"

"కలుసుకునేం చెయ్యాలి! ఒకళ్ల నొకళ్లు అభినందించుకోవాలా! నా పెళ్లాం లేచిపోయింది; దాన్ని మొగుడొదిలేశాడు. డబ్బు పంపలేదని పవురుషమొచ్చి నాకు

బాధారహిత ప్రకృతిసిద్ధమైన ఆరోగ్యము మీదే!
స్త్రీల బాధలు ప్రత్యేకమైనవి
లోధ్ర
75 సంవత్సరములకు పైగా సుఖజీవనమునకు లోధ్ర టానిక్‌ను వాడిన స్త్రీలు ఎందరో!
ఉచిత వైద్య సలహాకు ఈ క్రింద పేర్కొనబడిన విలాసమునకు ఈ కూపన్‌ను పూర్తిచేసి మీ జాబుతో పంపండి.
పేరు ______
విలాసము ______
______ PIN ______

కేసరి కుటీరం (ప్రైవేట్) లిమిటెడ్ రాయపేట, మద్రాసు-14.
ఏజంట్లు: సీతారామ జనరల్ స్టోర్స్ ఏజన్సీస్ విజయవాడ — సికిందరాబాద్ — బెంగుళూరు

కీళ్ళ నొప్పా?

బాధ నివారణ కోసం
అయొడెక్స్
రుద్దటం అవసరం

అయొడెక్స్
-మిమ్మల్ని మళ్ళీ చురుకుగా పనిచేసేలా చేస్తుంది.

కాలానికి దూరంగా

ఉత్తరాలు రాయడం కూడా మానివేసింది”

“ఆమె భవిష్యత్తును గురించి ఆలోచించేరా!”

“మానాభిమానాలు మిగిలి వుంటే ఎప్పటికైనా మనిషిగా మారుతుంది లేదా యిలాంటవాళు ఆ తిరుగుడుకే అలవాటు పడితే వ్యభిచారిణులుగ్గా మారతారు ఈమె గతీ అంతే కావచ్చు”

“వాట్ ట్రాజిడీ!”

“ట్రాజడీకాదు, కామెడీ కాదు ఈ ప్రేమనేది కేవలం లాటరీ నిజం చెప్పండి. అసలు ప్రేమించడమంటే ఏమిటి! కామించడం మోహించడం. శరీరాలకీ మాటలకి పరిమితమైన ఆకర్షణ. ఎటొచ్చీ సాహిత్యం లోనూ సినిమాల్లోనూ ఈ ప్రేమని చిరునవ్వుతో ఆహ్వానించి కన్నీటితో కడిగి, సెంటిమెంట్‌తో అలంకరించి హృదయ చౌర్యం ఆత్మార్పణ అనే మేళ తాళాలతో బ్రహ్మరథం పడతారు. ఈ రోజుల్లో బొడ్డూడని కుర్రకుంక కూడా ‘వాళ్ళిద్దరూ ప్రేమించుకున్నారు.’ అని చెబితే అంతా అర్థమైనట్టు తలూపుతాడు. “ప్రేమేదైవం దైవమే ప్రేమ” అంటూ దాని చుట్టూ గుడి కట్టి మనం ఆరాధించడం ప్రేమించుకున్నామనుకుంటున్న యువతీ యువకులు వాళ్ళ సువిశాల హృదయాన్ని ప్రదర్శిస్తూ తల్లి తండ్రుల్ని ధిక్కరిస్తూంటే మనం భేష్ అని చప్పట్లు కొట్టడం! కని పెంచి లాలించి పోషించి పెద్ద చేసిన వాళ్ళను ప్రేమించలేని తమ పిల్లలు ఇతరులనెలా ప్రేమిస్తున్నారో అర్థంకాని తల్లి తండ్రులకి గుద్దొచ్చి పిల్లను వెక్కిరించినట్టు వాళ్ళ పిల్లలొచ్చి వాళ్ళ ప్రేమను గురించీ దాని ఆదర్శాన్ని గురించీ అమరత్వాన్ని గురించీ ధర్మపన్నాలు బోధించడం – దాన్ని మనం సమర్థించడం!” అప్పటికే విరంజన్ ధోరణి శృతిమించింది. రెండుసార్లు మ్యానేజర్ వచ్చి కాస్త నెమ్మదిగా మాట్లాడమని హెచ్చరించాడు మంచి చెడ్డల విషయం ఎలా వున్నా అతని భావావేశాల్లో వున్న సిన్సియార్టీ నన్నాకర్షించింది.

“వీరు ప్రేమని మరీ జనరలైజ్ చేసి తుడిచి పారేస్తున్నారు. కులతత్వాలూ, వరకట్నాలలాంటి సాంఘిక దురాచారాల్ని అరి

హైదరాబాద్ నోట్‌బుక్

కళలో తుఫాను :

ఆంధ్ర ప్రదేశ్ కోస్తాలో ఎంధవించిన తుఫాను ప్రభావం మంత్రులకు, మహామంత్రులకు రచనలు అంకితమిచ్చిన మహా కవులను కదపకపోయినా, కళాకారులను కదపడం ప్రశంసనీయమైన సంగతే. రాష్ట్ర లలితకళా అకాడెమీ జనవరి 1, 2 వారాల్లో కళాభవన్‌లో జరిపిన 16వ వార్షిక ప్రదర్శనం దీనికి దారాణమనవచ్చు. దీనిలో ప్రముఖ కళాకారుల ఇతివృత్తం తుఫాను. ఈ ప్రదర్శనాన్ని విద్యాశాఖా కార్యదర్శి శ్రీ దావలి శ్రీనివాసశాస్త్రి ప్రారంభిస్తూ, కళా ప్రదర్శనాల ద్వారా సామాన్యులకు కళాభిరుచి కల్గి, వారు ఆనందించే అవకాశం కలుగుతుందని అన్నారు. సాంస్కృతిక శాఖ ప్రత్యేకాధికారి డాక్టర్ అంజలి నరసింహం ప్రసంగిస్తూ లవాడవిరాల కార్యకలాపాల విస్తరణకు మరింత ఆర్థిక సహాయం అవసరమన్నారు. శ్రీ పి. ఎస్. చంద్రశేఖర్ టెంప్టేషన్ [ప్రలోభం] చిత్రానికి ఐహామతి కాకస్వర్ణ పతకం లభించింది. పి.వి కట్టి డావెస్టేషన్ [వినాశం], ఎం. జి. రెడ్డి స్కల్ప్చర్ 16, కొండపల్లి శేషగిరిరావు ది వల్చర్ [గద్ద], శ్రీహరి భోలేకర్ దిక్రో [కాకి,] మహమ్మద్ యాసిన్ ది బర్త్ ఆఫ్ ఏ ఫ్లవర్ [పూవు పుట్టుక] అనేవాటికి చెరి వెయ్యి రూపాయలు బహుమతి లభించింది. కొండపల్లి శేషగిరిరావు తన చిత్రాన్ని "యూక్సా టెప్రిక్' అనే కొత్త పద్ధతిని కనిపెట్టి రచించారు. గద్ద ఈకలు గద్ద కూర్చున్న చెట్టు కొమ్మలు మొదలయిన వాటిని కుంచెను ఒకటిరెండు సార్లు సారించడంతోనే సాధించి సహజతను సంతరించారు. కట్టి వినాశం చిత్రంలో స్వాభావికతను కూర్చారు. చంద్రశేఖర్ ప్రలోభం చిత్రంలో ప్రలోభం, ఉద్రేకం, వ్యామోహం ఉట్టిపడుతున్నాయి. శ్రీహరి భోలేకర్ కాకి చిత్రంలో మానవుడు కాకివంటివాడు అని, ఏ మాత్రం అవకాశం వున్నా విషయ భోగాలకు ప్రయత్నిస్తాడని గొప్పగా నిరూపించారు. నగ్నస్త్రీ తలవెంట్రుకలను ధాన్యం కంకులుగా చిత్రించడం మొహంజొదారో కాలం నుంచి స్త్రీని సృష్టికి ఆధారంగా భావించే చిత్ర సంప్రదాయానికి అనుగుణం. ఈ ప్రదర్శనానికి 78 మంది చిత్రకారులు 205 కళాఖండాలు పంపారు. న్యాయ నిర్ణేతలుగా ప్రముఖ భారతీయ చిత్రకారుడు కె.కె. హెబ్బార్, ఢిల్లీ నేషనల్ మాడర్న్ ఆర్ట్ గ్యాలరీ డైరెక్టరు డాక్టర్ ఎల్. పి. సిహారే, కె. రాజయ్య న్యాయనిర్ణేతలుగా వ్యవహరించారు. అవార్డుకు అర్హమైన ఎన్నోచిత్రాలలో పి. లోకనాథం మృత్యు కెరటాలు ఒకటి. ఇది తుఫాను బీభత్సానికి, సహజంగానే మృత్యువు దానికి జనన మరణాలు ప్రకృతి సహజాలని తెలిపే సర్వావాసానికి ప్రతీక. ఆయనను అభినందిస్తున్నాము.

చీలికల వాలికలు, చారికలు :

కేంద్ర కాంగ్రెస్ సంస్థలో చీలికలు రావడంతో రాష్ట్రంలోను సంస్థ చీటలు వారింది. బ్రహ్మానందరెడ్డి వర్గం ఇందిరాగాంధి వర్గం, మరొక వర్గం, ఇంకొక వర్గం ఇలా ఎన్ని వర్గాలవుతాయో తెలియదు. ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు మాత్రం ఎందరు ప్రలోభం కలిగించినా, ప్రధాన సంస్థనే అంటిపెట్టుకొని వుంటానని హామీ ఇచ్చారు. తలకొక పాంఖ్య పెట్టుకోడం అనివార్యమయ్యే సూచనలు ఉండడం వల్ల పరిస్థితి గందరగోళంగా ఉందనే చెప్పాలి. జిల్లాలనుండి కాంగ్రెస్ నుంచి రాజీనామాలు పరంపర వినవస్తోంది. పరే. రోజుకొక మంత్రి రాజీనామా ఇవ్వడం సంప్రదాయమయిపోయింది. అధికారం లేకపోతే ఒక్కాల చింపిన విస్తరిలా అవుతుందని కాంగ్రెస్‌ని ఎవరూ భావించలేరు. సేవ, ధర్మ నిర్వహణ, కర్తవ్య పరాయణత వంటివాటిని అధికారవాంఛ ఆశ్రిత పక్షపాతం తోసిరాజన్నాయి. ఇలా వున్నప్పుడు ఎంత గొప్ప పార్టీ అయినా హరీ హరే! ఈ కల్లోల పరిస్థితి జనతా పార్టీకి అనుకూలమయ్యే సూచనలు కనిపిస్తున్నాయి. కనిపిస్తున్న పుణ్యమా అని పాత నాయకుల అన్యాయాలు జనానికి విరివిగా తెలుస్తున్నాయి. అయినా వ్యామోహపడి వారి వెంట పడేవారి సంగతి ఏమయినా, ప్రజాసామాన్యం కొత్త పార్టీల పట్ల ఆదరం చూపే అవకాశం ఉంది. ఈ ఆదరాన్ని జనతాపార్టీ ఎలా మలచుకుంటుందో! జనతాకు జనం ఇంకా వ్యవధి ఇవ్వడానికి సిద్ధమే. 30 ఏళ్ల కాంగ్రెస్‌ను, పదకొండేళ్ల ఇందిరా గాంధిని సహించి సమర్థించగా లేంది జనతాను మరి కొన్నాళ్ళు సహించరా? కాని అలాగా నన్నా జనతా ఒక్క మందివని, జనతా గట్టిగా ఈ పని చేసింది అని చెప్పదగ్గ పని చేస్తే చాలు, ఒక్కతరం భయం లేదు జనతాకు.

వతన్ దార్ల ఊరేగింపు :

వతన్‌దారీ వ్యవస్థ రద్దు బిల్లును ఉపసంహరించాలని కోరుతూ పటేళ్ళు, పట్వారీలు మాలీ పటేళ్ళు, కొత్వాల్ పటేళ్ళు సేక్‌సింధీలు, సరదార్లు డిసెంబరు 28వ తేదీ ఉదయం గాంధీభవన్ నుంచి విధాన సభకు వెళ్లి స్పీకరుకు విజ్ఞప్తి పత్రం అందజేశారు. శ్రీయుతులు రామచంద్రరావు దేశపాండే, సి.వి. ప్రతాపరెడ్డి ఊరేగింపుకు నాయకత్వం వహించారు. డిసెంబర్ 24వ తేదీ ఉదయం గాంధీ భవన్‌లో జరిగిన తెలంగాణా గ్రామాధికార్ల సభలో శ్రీ చొక్కారావు ప్రసంగించారు. దాదాపు మూడు వేల మంది ప్రతినిధులు సభలో పాల్గొన్నారు. ఏమైనా రాజులు, రాజరికాలు పోయిన తర్వాత— ఆస్తి హక్కే రద్దు చేయాలనే కాలంలో ఈ వతన్‌దార్లు కూడ పునరాలోచన జరుపవలసి వుంటుంది.

(50వ పేజీ చూడండి)

కట్టడానికి ఈ ప్రేమ అనే పాప్యులర్ సెంటిమెంట్‌ను ప్రోత్సహించడం అవసరం. మీరు చెప్పినట్టుగా ప్రేమ కేవలం కామానికి బురఖాయే కావచ్చు. అలాంటి స్వాతంత్ర్యం యువతీ యువకులకు అవసరం'' అన్నాను

''నాన్‌సెన్స్! సంఘసంస్కారం దృష్టిలో పెట్టుకుని యువతీ యువకులు ప్రేమించుకోరు. అది అర్థంలేని వాదన. ఏక వర్ణ వివాహాలు నిషేధించి వర్ణాంతర వివాహాలే వుండాలని శాసనం చేసినా ఈ ప్రేమ సమస్యల్ని పరిష్కరించలేరు. ఈనాడు ప్రచారంలో వున్న సాహిత్యంలో ప్రోత్సహించే యువతీ యువకుల స్వాతంత్ర్యం ముఖ్యంగా స్త్రీలను తప్పుదారి తొక్కిస్తుంది. మాటవరసకి మీ 'గాజుబొమ్మ' కథ తీసుకోండి...''

ఇంక యీ సంభాషణకి స్వస్తిచెప్పి బయట పడదా మనుకుంటుంటే నా కథ ప్రసక్తి తీసుకురాగానే సహజ దౌర్బల్యంతో మళ్లీ మెత్తబడి చతికిలబడ్డాను. అందులోనూ ఈ కథ రాసి చాలా కాలమైంది. అదే నేను రాసిన మొదటి కథని జ్ఞాపకం. అతను చెప్పుకు పోతున్నాడు...

''అందులో నాయిక చదువూ సంస్కారం లేని పల్లెపడుచు. పచ్చగడ్డి అమ్ముకోడానికి పట్నంవొస్తూ పట్నవాసం గాలీ నీరు వొంటబట్టి ఇద్దరు కాలేజీ కుర్రాళ్ళ వలలోపడి ఆ జీవితమే శాశ్వతమన్న భ్రమతో తన వూరూ, భర్తా, సంసారం విడిచిపెట్టి చివరకి గతిలేక పడుపు వృత్తిలోకి దిగుతుంది. ఆమె జీవిత గాథ చదువుతుంటే కళ్లల్లో నీళ్ళు తిరగకుండా వుండవు. కథలో పాత్రల చిత్రీకరణ సహజంగా వుంది. స్త్రీ స్వాతంత్ర్యానికి అవసరమైన హద్దులు అడుగడుగునా అభివ్యక్తమవుతాయి. అందుకే అప్పుడూ యిప్పుడూ కూడా మిమ్మల్ని 'గాజుబొమ్మ' కథా రచయితగానే జ్ఞాపక ముంచుకుంటూ వుంటాను'' అన్నాడు

''థేంక్స్ ఫర్ ది కాంప్లిమెంట్'' అన్నాను ఇంక లేవడాని కుద్యుక్తుణ్ణవుతూ.

(ఇంకావుంది)

కాలానికి దూరంగా..

బి.వి.రమణ రావు

(గత సంచిక తరువాయి)

"మీరారిటీవల రాసిన 'రాబందు రాయబారం' నవల తీసుకోండి. మీకున్న పేరు ప్రఖ్యాత్యుల దృష్ట్యా సమాజానికో సందేశాన్నివ్వాలన్న ఆకాంకతో దాన్ని రాసి వుంటారు. అందుకే అది అసహజంగానూ పేలవంగానూ వుంది. ఏవో ఆదర్శాలు మనస్సులో పెట్టుకుని పాత్రలకి సంకెళ్ళు వేసి రైలును పట్టాలమీద నడిపించినట్లుగా వుంది మీ నవల పోకడ కథానాయకుడు ప్రసాద్ మనిషికాదు దేవత. రూపం, ధైర్యం, చదువూ, సంస్కారం ధైర్యం, దానం, ధర్మం, త్యాగం మూర్తీభవించిన సినిమా హీరో."

"అవును అలాంటి పాత్రనే సృష్టించానుకున్నాను ఆ స్వాతంత్ర్యం నాకులేదా!"

ఉందనుకున్నారు కనకనే మీ నవల ఈనాటి సామాజిక వ్యవస్థతో సంబంధంలేని పరమ బుద్ధిమంతుడి కథలా అసహజంగా వుంది. అదే విధంగా మీరు సృష్టించిన జయ పాత్ర కూడా దెబ్బతింది. చదువూ ప్రపంచ జ్ఞానం వుండి బాధ్యత తెలిగిన వ్యక్తిగా సృష్టించేరు ఆ అమ్మాయి ఓ కుర్రాణ్ణి ప్రేమించింది. తల్లిదండ్రుల్ని ధిక్కరించింది. గర్భవతి అయింది చివరికి దగా పడింది. ఆమె మీద మీరెక్కడలేని సానుభూతి చూపెట్టేరు. ఆ కుర్రాణ్ణి దుర్మార్గుడన్నారు. ఆ కుర్రాడి తల్లిదండ్రుల్నీ సమాజాన్నీ దుయ్యబట్టేరు."

"అవును జయకి అన్యాయంజరగలేదా?"

"అది కేవలం ఇద్దరి వ్యక్తుల పరిమితమైన సమస్య అందులో సమాజం బాధ్యతేమీలేదు పరస్పరం ప్రేమించుకున్నారు. ఆ ప్రేమించుకోవడంలో ప్రేయసీ ప్రియులు ఒకళ్ల నొకళ్ళు ఎంత బాగా అర్థం చేసుకుంటారో తెలుసుకోడానికి వాళ్లే తార్కాణం. దాన్నిపట్టి ఈ ప్రేమ నిజ స్వరూపమేమిటో. ఎంత తాత్కాలికోద్రేకమో ఎంత ప్రమాదకరమో తెలుస్తుంది."

"ఆ పరిస్థితుల్లో జయగతేం కావాలి?"

"వన్నడిగితే నిలువునా కిరసనాయిలుపోసి కాల్చమంటాను. దాంతో అలాంటి ఆడాళ్ళకి బుద్ధొస్తుంది. దానికి చట్టం ఒప్పుకోదు కనక ఆ అమ్మాయి ఏ ధైర్యంతో తల్లిదండ్రుల్ని కూడా కాదని తాను వలచిన పురుషుడే దేవుడని నమ్మి లేచి వచ్చిందో ఆ ధైర్యంతోనే పరిస్థితుల్ని ఎదుర్కోవాలి. ఆమె పైన ప్రత్యేక సానుభూతి అనవసరం."

"దారుణం!"

"సమాజంలో వున్న నీతికీ అవినీతికీ స్త్రీ పురుషులిద్దరూ భాగస్వాములే. ఒక స్త్రీని మోహించి మరో స్త్రీని పురుషుడే దగా చేస్తే ఒక పురుషుణ్ణి ప్రేమించి మరో పురుషుణ్ణి దగా చేసిన స్త్రీలూ వున్నారు."

"మొగాడి బాధ్యత మరిచి పోతున్నారు."

"భారత స్త్రీని మాతృమూర్తిగా, గృహలక్ష్మిగా తీర్చిదిద్దడం మన సంస్కారం అనాదిగా ఆమె ఆ గౌరవాన్ని అందుకుంటూనే వుంది. అలాంటి స్త్రీకి అన్యాయం చేసిన మొగాణ్ణి ఖండించ వల్సిందే. స్త్రీ పురుషులిద్దరూ సమానమే అనే ప్రాతి పదిక మీద ఆధారపడింది పాశ్చాత్యుల సంస్కారం. పురుషుని రక్షణ స్త్రీకి అవసరం, ఆమెని ఆదరించి గౌరవించడం పురుషుడి ధర్మం అనుకున్నప్పుడు స్త్రీ మన సాంప్రదాయాన్ని సంస్కారాన్ని గౌరవించాలి. అంతేకాని మన సాంప్రదాయం ప్రకారం సానుభూతి రక్షణా యిస్తూ పాశ్చాత్యుల పద్ధతిలో ఆమెకి స్వేచ్ఛ యివ్వాలనుకోవడం సిల్లీగా వుంది.

"ఇదంతా పాత చింతకాయ పచ్చడి వాదన. సహగమనం, బాల్య వివాహాలూ వితంతువులకి జుట్టు తీయించడం లాంటి మూఢాచారాలు కూడా మన సాంప్రదాయమే. వాటిని మనం సంస్కరించ లేదా?"అన్నాను వొళ్ళు మండి.

"ఏదో ఓ నైతిక ప్రయోజనాన్ని దృష్టిలో వుంచుకుని ఆ నాడు ఆ ఆచారాల్ని సమాజం సృష్టించు కుంది. ఆ నాడు ఆ సమాజానికి ఆ కట్టు బాట్లు గౌరవించే ఆత్మవిశ్వాసం, దైవభక్తి వున్నాయికాబట్టి అవి ఆచారాలుగా వర్ధిల్లేయి. కాలానుగుణ్యంగా అటువంటి తీవ్రమైన కట్టుబాట్లకు తట్టుకునే నైతిక బలం విశ్వాసం సడలడం వలన వాటిని మనం మానుకున్నాం. ఈనాడు వాటిని మూఢ విశ్వాసాలనడమొరకమైన మూఢ విశ్వాసం. ఒకే మొగాడు ఒకే స్త్రీ జీవితాంతం భార్యాభర్తలుగా కలిసుండాలనే ఈనాటి సామాజిక వ్యవస్థకి సంబంధించిన ఆచారం కొంత కాలానికి మూఢ విశ్వాసంగా అనాగరికంగా అనవసరంగా కనబడొచ్చు."

"కావచ్చు. పరిణామం సహజం. సుఖ సంతోషాల ప్రమాణాన్ని పెంచుకోడానికి కావల్సిన మార్పుల్ని కాలానుగుణ్యంగా సమాజం సృష్టించుకుంటుంది."

"నీతి పాపభీతి దైవభక్తి అనే పునాదులమీద భారతీయ సంస్కృతి ఆధారపడింది. ఏ మార్పులు వొచ్చినా మన విశ్వాసాలకి భిన్నంగా వుండే సంస్కృతికిక్కడ మనుగడలేదు. ఏ విశ్వాసాలని మూఢ విశ్వాసాలని అలక్ష్యం చేస్తున్నామో వాటి ఔన్నత్యాన్ని అవసరాన్ని పాశ్చాత్యులు స్వానుభవంవల్ల గుర్తించి గౌరవిస్తున్నారు"

"మీకు తిరుమలరావు రచనలు బాగా వంటబట్టినట్టున్నాయి." అన్నాను. ఇటీవల తిరుమలరావు రాసిన నవలలో ఈ ధోరణి కనబడుతుంది.

*　　*　　*

నిరంజన్‌ని చూసి నిర్ఘాంతపోయాను. ఆనవాలు పట్టలేనంత చిక్కి శల్యమయ్యేడు. నన్ను చూడగానే ఎక్కడ లేని సంతోషంతో పక్కమీద లేచి కూర్చుని నా రెండు చేతులూ పట్టుకున్నాడు.

"మీకు జాబు రాశానుకాని వస్తారోరారో అని సందేహించేను. నిజంగా యింత దయకి నేను పాత్రుణ్ణి కాను." అన్నాడు.

"మీతో పదినిమిషాలు గడిపిన వాడెవడూ అవకాశం దొరికితే మళ్ళీ కలుసుకోకుండా వుండలేడు చాలా కాలానికి మళ్ళీ కల్సుకున్నాం" అన్నాను.

"తెలుగు రచయితల మహాసభలకి కలుసుకోవడమే మళ్ళీ నాటికి నేడు, తిరుమలరావుగారు ఇంత అకస్మాత్తుగా పోతారనుకోలేదు. కనీసం రెండు రోజులకో సారొచ్చి ఒకటి రెండు గంటలు గడిపే వారిక్కడ."

"ఏభయ్యేళ్ళు నిండాలేవు. ఒడుదుడుకులు లేని సాఫీ అయిన జీవితం. గుండె పోటొచ్చి పోయాడంటే నమ్మలేకపోయాను." అన్నాను. అతనికి కొద్దిగా బ్లడ్‌ప్రెషర్ వున్నట్టు నాకు రాసిన మాట వాస్తవమే. అయితే అది తన రచనల మూలంగా సంక్రమించిన మానసిక ఉద్రిక్తత వల్లనై వుంటుందనీ విశ్రాంతి పట్ల అలక్ష్యం చేయొద్దనీ రాశాను.

"తాగుడు మానెయ్యి, సిగరెట్ మానెయ్యి చచ్చిపోతావు, చచ్చిపోతావు అంటూ డాక్టర్లు నన్ను రెండేళ్ళుగా బెదిరిస్తున్నారు. గేస్ట్రిక్ అల్సర్‌కి ఆపరేషన్ చేశారు. ఎపెండిసైటిస్‌కి ఆపరేషన్ చేశారు. సెరిబ్రల్ థ్రాంబోసిస్ అన్నారు బతికేను. ఇప్పుడు లివర్ కేన్సర్ అన్నారు. మరి నాకు చావు రాలేదు."

"ఎన్నాళ్ళుండాలీ హాస్పటల్లో?" అడిగాను. వెంటనే నా తెలివి తక్కువ ప్రశ్నకి నేనే సిగ్గుపడ్డాను.

"భూమ్మీద నూకలున్నన్నాళ్ళూ ఈ గదే నా ప్రపంచం. ఇంక రెండు మూడు నెలలకంటే బ్రతకనంటున్నారు. కాని నాకు నమ్మకం లేదు. ఇలా మరో ఏడాది డేకిం చేసినా డేకించేస్తాను." అన్నాడు నవ్వుతూ. నాకూ అలాగే అనిపించింది, అతని మనోబలం చూస్తుంటే. అయితే అతని శరీరం కేసి చూస్తే రోజుల్లెక్కపెట్టాలన్నట్టున్నాడు.

"తప్పకుండా బ్రదర్. కీపప్ ది స్పిరిట్" అన్నాను.

"మనిషి చావు రావడంవల్ల పస్తాడు. ఏ రోగంవల్ల ఏ కారణంగా ఎలా చచ్చేడూ అన్నది డాక్టర్లకు సంబంధించిన విషయం. పిడుగులాంటి తిరుమలరావుగారు పోయేక చావంటే అసలే భయం పోయింది."

"చస్తామేమోనన్న భయంతో చచ్చినాడిలా బ్రతకడం కంటే చచ్చేవరకూ నిర్భింతగా బ్రతకడం వివేకవంతుడిలక్షణం. ఏమిటి విశేషాలు చెప్పండి?" అన్నాను నాకు కబురంపిన అవసరమైన పనేమిటో తెలుసుకుందామని.

"మీరు మూడు పనులు చేసి పెట్టాలి.

ఆయుర్దాయానికి నడక !

ఒక వృద్ధుడు సహస్ర మాసోత్సవం చేసుకుంటున్నాడు. దానితోనే ఆయన వివాహ స్వర్ణోత్సవం కలిసి వచ్చింది. ఆ వయస్సులో మంచి దృఢంగా ఆరోగ్యంగా వున్నాడు. చూసిన వాళ్ళంతా మెచ్చుకున్నారు ఇంత ఆరోగ్యంగా దృఢంగా వుండడానికి ఆయన జీవితంలోని కిటుకేమిటో చెప్పమని కూర్చున్నారు.

ముసలాయన వాళ్ళని చూసి "ఓరి అమాయకుల్లారా!" అన్నట్లు ఓ చిరునవ్వు నవ్వేడు.

"ఏముంది? పెళ్ళి రోజున నేనూ మా ఆవిడా ఒక నియమంచేసుకున్నాం. మాకేమన్నా మాట పట్టింపు వస్తే, నేను నిశ్శబ్దంగా మా వూరి చెరువు చుట్టూ మూడు ప్రదక్షిణాలు చెయ్యాలని నియమం. రోజూ చేసిన ఆ ప్రదక్షిణలు నా ఆరోగ్యాని కెంత వుపయోగకరం అయ్యేయో చూస్తున్నారు కదా !"

మళ్ళీ మనం కలుసుకోకపోతే యివే నా తుదికోరిక లనుకోండి.""

"ఏమిటవి ?"

"తిరుమలరావుగారి పిల్లలకి ఏభైవేలివ్వదల్చుకున్నాను. చెక్కు రాసిస్తాను వాళ్ళ పేర ఫిక్సెడ్ డిపాజిట్ వేస్తారో ఏంచేస్తారో ఆలోచించి చెయ్యండి. వాళ్ళు నన్నెరుగరు. నే నిచ్చేనంటే మొహమాట పడొచ్చు."

"తప్పకుండా."

"మరో యిరవై వేలకి మీపేర చెక్కు రాసిస్తాను. మీకు తెలిసిన పబ్లిషర్స్ కిచ్చి తిరుమలరావు రచనలు స్పెషల్ డీలక్స్ వాల్యూమ్స్ కింద వేయించి రేట్లు తగ్గించి అమ్మేలాగ ఏర్పాటు చెయ్యండి. ఆపుస్తకాల మీద వచ్చే రాయల్టీ ఆయన పిల్లలకి పొచే లా ఏర్పాటు చేయండి."

"మీ ఔదార్యం చూస్తే నేనే తిరుమలరావునైతే ఎంత బాగుండేదా అనిపిస్తుంది" అన్నాను.

"నా మూడో కోరికదే మీరు తిరుమలరావుగారవాలి కొంతకాలం." అన్నాడు నవ్వుతూ.

"అంటే?"

"ఏంలేదు. తను రాయదల్చుకున్న తర్వాత నవల తాలూకు కథంతా నాకు చెప్పేడు దాన్ని మీకు చెబుతాను. మీరా కథ పూర్తిచేసి తిరుమలరావుగారిపేర పత్రికకు పంపాలి."

"తిరుమలరావు రచనలకో ప్రత్యేక స్థానముంది. నేను రాసి తిరుమలరావు రచనని చెప్పి నమ్మించలేను"

"పోనీ మీ పేరుతోనే రాయండి"

"నా కలాంటి గ్రంథచౌర్యం యిష్టం లేదు. ఇంతకీ ఆ కథ నన్ను రాయమనడం కంటే మీరే రాయొచ్చుగా. మీ పేరనే వేయిస్తాను" అన్నాను సంతోషిస్తాడేమోనని

"ఈ లోకం నేనొక రచయితనంటే నమ్మదు. రచయితగా నేనొక అనామకుణ్ణి మీరు తిరుమలరావుగారికి ఆప్త మిత్రులు. మంచి పేరున్న రచయిత. అందుచేత మీ పేరు పెట్టి రాయమన్నాను."

"ఆ నవల అసంపూర్తిగా వుండటం వల్లనే తిరుమలరావుకి మంచి పేరొస్తుంది" అన్నాను.

"పూర్తిచేస్తే అతని ఆత్మ శాంతిస్తుంది."

"మనం యిష్టం మెచ్చినట్టు పూర్తి చేస్తే అతని ఆత్మ శాంతి మాటటుంచి పిశాచమై పీక్కుతింటాడు."

"ఆ తిరుమలరావే ప్రత్యక్షమై మిమ్మల్ని రాయమంటే!"

"ఎందుకు లెద్దురూ యీ అర్థంలేని వాదన. పోయిన తిరుమలరావెలాగపోయాడు. మన ప్రయోగాలతో సాహిత్యపరంగా కూడా అతన్ని చంపడ మెందుకు!" అన్నాను, ఇంక ఆ ప్రస్తావన ఆపుతాడేమోనని.

"అర్థం వుంది - ఆ తిరుమలరావే మిమ్మల్నిప్పుడు ప్రార్థిస్తున్నాడు" అన్నాడు నా రెండు చేతులూ పట్టుకుని. ఒక్క క్షణం నిర్ఘాంత పోయాను

"ఏమిటి మీరనేది! ఇన్నాళ్ళూ తిరుమలరావు పేర రాసింది మీరా!"

"అవును మనిదరికీ తిరుమలరావుగారు ఆత్మీయులు కాబట్టే ఈ రహస్యం మీ దగ్గర బయట పెట్టేను. ఆయన కూడా మీలాగే మొదట నిరాకరించారు. చివరకి నా బలవంతం మీద ఎంతో దయతో ఆయన పేరు ఎరువిచ్చి పుణ్యం కట్టుకున్నారు. నాలో వుండే రచయితకి జీవం పోసి పుణ్యం కట్టుకున్నారు. ఆయన పోవడంతో నాలో నాలుగు ప్రాణాలు పోయాయి. మిగిలిన యీ కాస్త ఊపిరినీ నిలబెట్టమని మిమ్మల్ని ప్రార్థిస్తున్నాను." అన్నాడు నల్లద్దాల కళ్ళజోడు తీసి కన్నులు తువ్వాలుతో సున్నితంగా తుడుచుకుంటూ. అతనికి ఒక కన్ను పోయిందని అప్పుడే గమనించాను.

"ఇంతటి మేధావంతుడవై వుండీ, బ్రదర్, ఎందుకిలా కీర్తి ప్రతిష్టల్ని కాలదన్ని అజ్ఞాతంగా వుండాలనుకున్నావో నాకర్థం కాలేదు." అన్నాను.

"నా రచనలు ప్రజాదరణ పొందడమే నేను కోరేది. నా రచనే నేను. ఈ శరీరం నేనుకాదు. అందవికారమైన నా శరీరం అంటే నా కసహ్యం. నా రచనలమీదుండే ప్రజల అభిమానాన్ని కుళ్ళి రాలడానికి సిద్ధంగావున్న నా శరీరంమీదకి మళ్ళించలేను. ఇతరులు నామీద జాలిపడటం నేను భరించలేను ప్రజల గౌరవాన్ని మన్ననల్ని అందుకోడానికి తిరుమలరావుగారి శరీరాన్ని వాడుకున్నాను నా రచనల్ని ప్రజలు మెచ్చుకోవటమే నాకు సన్మానం."

"భగవంతుడెంత నిర్దయుడు! ఇన్ని తెలివితేటలు ఇంత ఐశ్వర్యం యిచ్చి మీకు ఆరోగ్యం యివ్వలేదు!" అన్నాను.

"పొరపాటు భగవంతుడు దయామయుడు కార్యదక్షుడు కనకనే నాకు మానసిక ఆరోగ్యాన్నిచ్చి నేనుండటానికి మాత్రం అహంకార మమకారాలు పెంచుకోకుండా ఈ రొమ్ముకొంపలాంటి శరీరాన్నిచ్చేడు" అన్నాడు చిరునవ్వుతో.

ఇటీవల సీరియల్‌గా వొచ్చిన "కాలానికి దూరంగా" అన్న నవల తాలూకు పబ్లిషర్లు తిరుమలరావుకు పెద్ద యెత్తున సన్మానసభ ఏర్పాటు చేశారు ఆ సభ జరగకముందే తిరుమలరావు కన్నుమూశాడు. ఒక ఖరీదయిన జరీ కాశ్మీర్ శాలువా ఒక ఫౌన్‌టెన్ పెన్ సెట్ ఒద్దంటున్నా బలవంతంగా నా చేతులో పెడుతూ "తిరుమలరావు గారికి ప్రత్యేకంగా నా

తళతళలాడే తెలుపు
రీగల్ తెలుపు



కాలర్లు, అంచులు, పిల్లల బట్టలపై ఎక్కువ మురికి ఉంటుంది. సాధారణంగా వదలని మురికిని కూడా 'రీగల్' తొలగించి బట్టలను కాంతివంతముగా చేస్తుంది.
నేడే వాడి చూడండి.

రీగల్
భారతదేశపు
అత్యధిక శక్తివంతమైన
డిటర్జెంట్ బట్టల సబ్బు

Rediffusion/D/1

కృతజ్ఞత చెప్పుకోడానికి నా చేతుల్తో యిక్కడే సన్మానం చేద్దామని యిది తెప్పించేను. ఆ రోజుకు నే నుంటానో వుండనో అనుకున్నాను కాని ఆయనే వుండడనుకోలేదు. ఆయనకి ఆప్త మిత్రులు, అన్ని అర్హతలూ వున్నవారు కనుక మీరుస్వీకరిస్తే నేను సంతోషిస్తాను. ఈ కాస్త కోరిక చెల్లించండి'' అన్నాడు.

'కాలానికి దూరంగా' అన్న నవల సంచలనం తీసుకొచ్చిన ఒక విప్లవాత్మకమైన రచన. అదొక లేడీ డాక్టరు జీవిత గాథ. అగర్భ శ్రీమంతురాలు, డాక్టర్ పరీక్ష పాసయింది— మనస్తత్వ శాస్త్రంలో ప్రత్యేకమైన కృషి చేసి పెద్ద సైకియాట్రిస్ట్ అన్న పేరు గడించింది. ఎందరెందరి మానసిక వ్యాధులో కుదిర్చింది. ఒకే ఒక వ్యక్తి మనస్తత్వం మాత్రం తనకి అర్థం కాలేదు. అతను తన భర్త. అడ్వొకేట్‌గా డబ్బు సంపాదించ లేకపోయినా పేరు సంపాదించుకున్నాడను కుంటుంటే, చివరికి ఆ వృత్తికి కూడా స్వస్తి చెప్పి సంఘసేవంటూ రాజకీయాల్లో దిగేడు. భర్త కొరకరాని కొయ్యయ్యేడనీ, ఇక అతనితో జీవించడం అసంభవ మనీ, తీరని కోరికలతో వివాహ బంధం తెంపుకుని విదేశాలు వెళ్ళింది.

ధనం యౌవ్వనం యివ్వగలిగిన ఆనందాన్నంతా ఆస్వాదించింది. దేశ దేశాల్లో వైవాహిక సంబంధాలూ, కుటుంబ సభ్యుల

కాలానికి దూరంగా

అనుబంధాలు తాలూకు సమస్యల్ని పరిశీలించి సలహాలిచ్చేది. ఎన్నెన్నో రకాల సమస్యలు! తన స్నేహితుల్ని, తన ప్రేమ కలాపాల్ని, తన అనుభవాల్ని వైజ్ఞానిక దృష్టితో, విమర్శాత్మకదృష్టితో పరిశీలించేది. ఏదో తీవ్రమైన లోటు అశాంతి ఆమెని వెంటాడసాగింది. తనకు ఏంకావాలి? ఏం చేసింది? ఏం సాధించింది? తనూ ఓరకం పేషెంటేనా? తనకి అన్నీ వున్నా ఏదీలేదని ఆమెకీవ్యధ?...

పశువుల్లో కుక్కల్లో పిల్లుల్లో కోతుల్లోనూ ఆడ జంతువులకుండే తాపత్రయం, మమకారం, బాధ్యత మొగ జంతువులకెందు కుండవు? మనిషికూడా ఇలాంటి జంతువేనా? పురుషుడి కక్కర్లేని బరువు బాధ్యతలు మమకారం స్త్రీకిమాత్రం ఎందుకు? అడుగడుగునా యివే ప్రశ్నలు.

ఆమె అన్వేషణ ఫలితంగా ఒక సత్యాన్ని గ్రహించింది. స్త్రీ ప్రకృతి సిద్ధంగా తనను తానే అర్పించుకునే త్యాగమూర్తి. సోదరిగా భార్యగా, తల్లిగా ఆమె ఆశించిన ప్రేమకు వెయ్యిరెట్లు ప్రేమను గుమ్మరించే ఆశాజీవి. ఆత్మార్పణమే ఆమె జీవిత పరమావధి. తనను తాను అర్పించుకోకుండా ఏకాకిగా స్త్రీ జీవించడం ప్రకృతి విరుద్ధం.

అనారోగ్యంతో దారిద్ర్యంతో భర్త కృంగిపోతున్నాడని తెలిసి తన శేష జీవితాన్ని అతని సేవకే అంకితం చెయ్యాలన్న ఆలోచన కలగగానే ఆమె మనస్సు నిర్మలమై ఆనందంలో తేలిపోయింది. ఆనిర్ణయం తీసుకున్న సాయంత్రం ప్రవాస వనితలకల్లా భారత స్త్రీయే ఆదర్శమూర్తి అనీ, వైవాహిక బంధంలోవుండే పవిత్ర విశ్వాసమే భారతీయ సంస్కృతికి ఆధారమనీ మహోద్వేగంతో క్లబ్బులో ఉపన్యసించి సాయంత్రం ప్లేన్లో బయల్దేరి మర్నాడు భారతదేశం చేరుకుంది. రెక్కలు కట్టుకు వాలినా అప్పటికే ఆలస్యమైపోయింది. ఇదీ టూకీగాకథ ఇంచుమించు ఒక సంవత్సరం పాటు వారపత్రికలో సీరియల్‌గా వొచ్చి సాహిత్య జగత్తులో సంచలనం కలిగించింది.

నేను తిరిగి వొచ్చేసేముందు నిరంజన్ త్వరలో కథరాసి పంపడానికీ దాన్ని అవసరమైన హంగులతో నేను నవలగా రూపొందించి తిరుమల్రావు పేరనే ప్రచురించడానికి ఒప్పందం చేసుకున్నాం. కొన్నిముఖ్యమైన సన్నివేశాల గురించికూడా చర్చించాం. పదిహేను రోజుల తర్వాత నేను స్క్రిప్టు కోసం ఎదురు చూస్తుంటే అతను మరణించినట్టు వార్త వచ్చింది. వార్డుబాయ్ వుత్తరం రాశాడు. ఆతనికి సీరియస్‌గా వుందని తెలియగానే, రెండు రోజులకు పోతాడనగా పోర్టు బ్లెయిర్ నుంచి వాళ్ల కంపెనీ డైరెక్టర్లంతా వచ్చేరుట. అంత్యక్రియలు అండమాన్‌లోనే జరగాలని శవాన్ని ప్లేన్లో తీసుకెళ్ళేరుట.

* * *

అరుణా విశ్వనాథ్‌ల దగ్గిర్నుంచి శుభలేఖొచ్చింది. వాళ్ళు కొత్తగా కట్టుకున్న 'నిరంజన్ కుంజ్' లో గృహప్రవేశం. విందు భోజనానికి రమ్మని ఆహ్వానం. నిరంజన్ కుంజ్ పేరు బాగుంది. నాకు నిరంజన్ జ్ఞాపకమొచ్చేడు. అప్పటికి అతనుపోయి ఆర్నెల్లయింది. అతనిచ్చిన కాశ్మీర్ శాలువా కూడా జ్ఞాపకమొచ్చింది. దానికింకా పసుపుబొట్టు పెట్టలేదు.

నేను వెళ్ళేటప్పటికి వాళ్ళిద్దరూ పీటల మీద కూర్చున్నారు. డోలు సన్నాయి వాయిద్యాలు నిర్విరామంగా మోగుతున్నాయి. నన్ను చూడగానే వాళ్ళిద్దరూ ఒకళ్ల మొహాలొకళ్లు చూసుకుని గుసగుసలాడుకుని కుర్చీలో కూర్చోమని సౌజ్ఞ చేశారు. కూర్చోగానే ''ఇదేదో సన్మానం బాపతులా



గుందే!" అని నేను కండువాలాగ కప్పుకున్న శాలువా జరీ అంచు పట్టుకుని ముత్యం పలకరించగానే అరుణ విశ్వనాథ్ దంపతులు కూడా నా వైపు తేరి పారి చూడటాని కదే కారణమని గ్రహించాను.

భోజనాలకి కూర్చునే ముందు విశ్వనాథ్ నా దగ్గరకొచ్చి శాలువాని పరిశీలనగా చూస్తూ "చాలా బాగుంది. ఎక్కడ కొన్నారు ?" అని అడిగేడు.

"కొనలేదు. ఓ మంచి స్నేహితుడు ప్రజెంట్ చేశాడు. అంత బాగుందా!" అన్నాను.

"ఆ ర్నెల్ల క్రితం నేనూ అరుణా హైదరాబాదంతా తిరిగి తిరిగి యిలాంటిదే కొని మా బావమరిది కిచ్చేము" అన్నాడు.

"మీ బావమరిది పేరు ?"

"నిరంజన్ ఇండో అండమాన్స్ మేనేజింగ్ డైరెక్టర్. పాపం! కేన్సర్ జబ్బుతో పోయేడు" అన్నాడు.

"ఆ నిరంజనే నాకిచ్చేడు. అరుణ నిరంజన్ చెల్లెలా ?" అన్నాను ఆశ్చర్యంగా. అప్పుడే అర్థమయింది యింటికి 'నిరంజన్ కుంజ్' అని ఎందుకు పేరెట్టుకున్నారో.

"అవును తిరుమలరావు గారికి సన్మానం చెయ్యాలి మంచి కాశ్మీర్ శాలువా తీసుకు రమ్మని పురమాయిస్తే యిది తెచ్చి యిచ్చేం. అది మీ దగ్గరకి రావడం నాకెంతో సంతోషంగా వుంది. అరుణ కూడా బ్రహ్మానంద పడుతుంది" అన్నాడు.

తిరుమలరావు కోసం కొన్న శాలువా నా దగ్గరకి రావడంవల్ల వీళ్లిద్దరూ యింత ఆనందిస్తున్నారంటే వాళ్లకి తిరుమలరావంటే ఎంత దురభిప్రాయముందో తెలిసింది. భోజనాలయ్యేక అందరూ వెళ్ళిపోయినా, వాళ్ల నిర్బంధం మూలంగా కాస్సేపు కూర్చున్నాను. మాటల సందర్భంలో నేను గ్రహించిందేమిటంటే తిరుమలరావు పేరుతో వొచ్చిన నవలలు నిరంజన్ రాసినవేనని అరుణకి తెలుసు. గత మూడు సంవత్సరాలుగా నిరంజన్ హైదరాబాద్ వొచ్చినప్పుడల్లా అరుణ వెళ్ళి అతని యోగక్షేమాలు తెలుసుకుని ఒకటి రెండు రోజులుండి వచ్చేది. తిరుమలరావుతో కూడా నిరంజన్ గదిలోనే పరిచయమైంది. అయితే నిరంజన్‌కి చేసిన వాగ్దానానికి కట్టుబడి తిరుమలరావు రచనల నిజ స్వరూపాన్ని గురించి ఎక్కడా నోరు మెదపలేదు.

'మా పాప' శిల్పంలో కూడా అక్కడక్కడ స్ఫురించే చక్కని నగీషీపని నిరంజన్‌దే అయి వుంటుందన్న సందేహాన్ని నివృత్తి చేసుకోడానికి "మా పాప వ్రాత ప్రతి నిరంజన్ చూసేడా?" అని అడిగేను.

"చూసి చాలా మెచ్చుకున్నాడు. అసలు మా అన్నయ్య తన కథలూ నవలలూ నా పేరుతో పత్రికలకి పంపమన్నాడు; నేనే వొద్దన్నాను." అంది. నిరంజన్ నాకు చెప్పిన విషయాల దృష్ట్యా అది శుద్ధ అబద్ధమని నాకు తెలుసు. అయితే తన అన్న రాసిన వాటికి మరొకడు పేరు ప్రతిష్ఠలు సంపాదిస్తున్నాడనే అసూయ చెల్లెలికుండటంలో ఆశ్చర్యంలేదు.

"మన మెవళ్లం నిరంజన్ స్థాయికి చేరలేము. నేను వేరు, నాలో వుండే రచయిత వేరు. నా దృక్పథం, నా నమ్మకాలు

బురబుర పొంగే
నురుగు
రీగల్ నురుగు



శక్తివంతమైన 'రీగల్' నురుగు బట్టలకున్న
ఎంతటి మురికినైనా సునాయాసంగా
వదిలిస్తుంది. నేడే వాడిచూడండి

రీగల్
భారతదేశపు
అత్యధిక శక్తివంతమైన
డిటర్జెంట్ బట్టల సబ్బు

Modification/D/ 2

డాక్టర్ సలహాలు

కె. వి. కె — ఏలూరు

నా వయస్సు 19 సం. లు. నేను 10 సం. ల నుండి కళ్ళజోడు పెట్టుకుంటున్నాను. అద్దాలు చాలా దళసరిగా వుంటాయి. జీవితాంతం ఇలా పెట్టుకోవలెనా లేక ఏదైనా వేరే మార్గము వున్నదా?

దృష్టి లోపం ఏ వయసులో వచ్చినా—ఆ లోపం ప్రకృతి సిద్ధంగా ఏర్పడేదే గనుక దాదాపు జీవితాంతం కళ్ళజోడు వాడవలసినదే! అద్దాలు దళసరిగా ఉండటం ఆ అద్దాల పవర్‌ను బట్టి ఉంటుంది. ఇక వేరే మార్గాల విషయంలో — కాన్‌టాక్ట్ లెన్స్ అనేవి వాడుకలో ఉన్నాయి. ప్రయత్నించి చూడండి. కానీ నా సలహా ప్రస్తుతం మీరు వాడుతున్న కంటి అద్దాలే వాడటం మంచిదని. పై రెండు మార్గాల మినహా వేరే ఏ ఇతర మార్గాలు లేవు.

టి. ఎస్ – గుంటూరు

నా వయస్సు 16 సం. లు .4 సం.ల నుండి నా చేతికి వేళ్ళపై పులిపిరి కాయలులాగ వచ్చినవి మొదట చిన్నవిగా వుండి క్రమేణా పెద్దవగుచున్నవి. మందులు వాడినా ప్రయోజనము కన్పించలేదు. ఇవి గట్టిగాను తెల్లగాను వున్నాయి. వీటికి నివారణోపాయము తెల్పండి.

వీటిని మొల్లస్కం కన్‌టేజియోసమ్ అని అంటారు. ఇవి సాధారణంగా 5 సం. ల వయసు నుంచి 20 సం. ల వయస్సులోపు ఎక్కువగా ఏర్పడతాయి. ఇవి అరచేతులు, అరికాళ్ళలోని చర్మంలో తప్ప మిగతా ఏ భాగంలోని చర్మంలోనైనా రావచ్చును.

వీటిని— అడుగు భాగం నుంచి సమూలంగా వైద్యులచే తీసివేయించుకోవటం వల్ల నయం చేసుకోవచ్చును. 11 వ నెంబరు బ్లేడు (స్కాల్‌పెల్ నెం. 3 కి సరిపోయేది) ను వాడటం మంచిదని అనుభవ పూర్వకంగా తెలుసుకోబడింది.

జి. టి. పి — హగిరి

మా పాప వయస్సు 7 మాసములు. పుట్టిన రోజు నుండి పాప కుడి కన్ను కొంచము పెద్దదిగా కన్పడుచున్నది. పరీక్షగా చూస్తే తేడా కనిపిస్తోంది దీనికి తగిన వైద్యము తెలుప ప్రార్థన.

పుట్టగానే ఏర్పడిన, లేక కనపడిన — కొన్ని లక్షణాలను గురించి ఎక్కువగా బాధపడటం అనవసరం.

కుడి కన్ను మీరు చూసినది పెద్దదిగా కనిపించడం నిశ్చయం అయితే అది— మెదడునుంచి ముఖంలోని కండరాలకి వెళ్ళే ఫేషియల్ నర్వ్ తల్లి గర్భంలోనుంచి బయటకు వచ్చే సమయములో దెబ్బతినటం వల్ల కంటి రెప్పలు సరిగా మూత పడక పోవటం వల్ల పెద్దదిగా కనబడటం జరిగి వుంటుంది. కాలక్రమేణా ఇది తగ్గి పోతుంది. ప్రస్తుతం మీరు ఏ విధమైన వైద్యం చేయించవలసిన అవసరం లేదు.

జి. వి. కె — హైదరాబాద్

నేను ఒక గాయకుణ్ణి. నా గొంతులో జీర వున్నట్లుగా నాకు అనుమానము వస్తోంది. అంటే పాట తారస్థాయి నందుకున్నప్పుడు రెండు గొంతులుగా వినపడుతోంది. దీనికి ఏమైనా మందులు వున్నాయా?

దీనికి మీరు ఇ. ఎన్. టి. వైద్యులచే పరీక్ష చేయించుకొని గొంతులోని శబ్దోత్పత్తి కండరాల అమరికలో (వోకల్ కార్డ్స్) ఏదైనా లోపం ఉన్నదో లేదో తెలుసుకోవటం మంచిది.

రోగ నిర్ధారణ తర్వాత ఆ వైద్యులు— చేయవలసిన వైద్యం గురించి చెబుతారు. ముందుగానే మందులనేవి ఈ రోగానికి ఉన్నవీ లేనివీ చెప్పటం కష్టం

—డా. కె. వెంకటేశ్వరరావు

వేరు, నాలో వుండే రచయిత దృక్పథం నమ్మకాలు వేరు నేను రాస్తే ఓ లాగుంటుంది. నాలో వుండే రచయిత రాస్తే మరోలా వుంటుంది, మొదట్లో మనలో వుండే రచయితకి స్వాతంత్ర్యం ఇస్తాం. అందుకే ఆ రచనల్లో ప్రత్యేకమైన హృదయ స్పందన వుండి, సహజంగా వుంటాయి, నిరంజన్‌కి రచయితగా తప్ప వేరే వ్యక్తిత్వం లేదు. అతనికి కీర్తి ప్రతిష్ఠలమీద ఆశలేదు అతని రచనే అతని జీవం అందుకే అంతటి రచయితయ్యాడు'' అన్నాను.

''కాని లోకానికి తెలిసిన రచయిత తిరుమల్రావుగారు.'' అంది అరుణ.

''అభిమానాన్ని త్యాగం చేసిన తిరుమల్రావు కృషి కూడా ఫలించడం వల్లనే నిరంజన్ ఉత్సాహంతో ఇన్ని రచనలు చేయగలిగేడు'' అన్నాను.

''తిరుమల్రావుగారు చేసింది ఎంత వరకూ త్యాగమో నాకు తెలీదు. తన పేరుతో మా అన్నయ్య రచనల ప్రచురించుకోడమే కాకుండా మా వదినను కూడా పెళ్ళాడేడు'' అంది.

''మీ వదినంటే !''

కాలానికి దూరంగా

''మా అన్నయ్య భార్య తిరుమల్రావుగారి రెండో భార్య.''

''నిరంజన్‌కి తెలుసునా ?''

''తెలియదనుకుంటాను.''

''ఈ విషయం నీ కెప్పుడు తెలిసింది?'' అడిగేను.

''తిరుమల్రావుగారు పోయే ముందు మేము హైదరాబాద్ వెళ్ళినప్పుడు 'ఎండ మావులు' ఫిల్మ్ ప్రివ్యూకి వెళ్ళేం. తలవని తలంపుగా వాళ్ళ నక్కడ చూశాం. మా వొదినని తన భార్యగా పరిచయం చేశాడు నేను నిర్ఘాంత పోయేను. ఆమె నన్ను చూసి తెల్లమొహం వేసింది. అప్రయత్నంగా ''వొదినా !'' అన్నాను ఏడెనిమిదేళ్ళ క్రితం ఆమెని మా అన్నయ్య పెళ్లికి చూడటమే. తర్వాత వాళ్ళు అండమాన్స్ వెళ్లిపోయేరు. నన్ను గుర్తుపట్టి నా రెండు చేతులూ తన చేతుల్లోకి తీసుకున్నప్పుడు మా యిద్దరి కళ్ళల్లోనూ నీళ్ళు తిరిగేయి. పెళ్ళైన తర్వాత రెండేళ్ళయినా వాళ్ళు కాపరంచెయ్యకుండానే మా అన్నయ్యకి మశూచికం వొచ్చి వో కన్ను పోయింది. ఆ తర్వాత ...''

''నాకు తెలుసు ఆమె అమెరికా వెళ్ళిపోయింది అక్కడామె వుండగానే తిరుమల్రావు ఆమెని కలుసుకున్నాడు. ఇండియాకి తిరిగొచ్చి ఏదో వ్యాపకం కల్పించుకోటానికి ఉద్యోగం చూసుకునే సందర్భంలో ఆమె మళ్ళీ తిరుమల్రావుని కలుసుకుంది. ఆ తర్వాత పరిణామాలు మనకి తెలుసు ఇంతకీ ఆమె నిరంజన్ భార్యని తిరుమల్రావుకు తెలుసునా ?''

''మొన్న యీ సంఘటనతో ఆయన ఆశ్చర్యంతో మూర్ఛపోయినంత పని చేశాడు అది నిజమో నటనోకాని.''

''ఆ షాక్‌తోనే అతనికి గుండె పోటొచ్చి మరణించి వుంటాడు తిరుమల్రావు వారం రోజుల్లో పోతాడనగా తనని కలుసుకోవడం మానేశాడని నిరంజన్ చెప్పాడు. తిరుమల్రావు జీవించివుంటే మరికొన్నాళ్ళు నిరంజన్ జీవించివుండేవాడేమో ?'' అన్నాను. అరుణ మౌనంగా శూన్యంలోకి చూస్తూ ఆలోచనలో పడింది.

(అయిపోయింది)